# కన్నెచెర

'రమణశ్రీ'

రాజలక్ష్మి కెవరో ప్రేమలేఖ వ్రాశారు!

ఆ ఉత్తరంలో ప్రత్యక్షరం చదువుతూన్నంతసేపు తన హృదయం కొల్లలాడిపోయింది. నఖశిఖ పర్యంతం జలదరించిపోయింది. చేతులూ, కాళ్ళూ గాలికే ఊగులాడిపోతున్నయ్.

తనకి నాల్గయిదు రోజుల్లో ఆ మూడో పెళ్ళి ముసలిమొగుడితో సంబంధం స్థిరపడబోతోంది. తండ్రి అందుకోసం ప్రతి నిమిషం సిద్ధపడుతున్నాడు. తన దరిద్రం అంతకంటె వేరేవిధంగా ఉపయోగపడలేదు. తమమీద, తనమీద ఈసారి దరిద్రదేవత పూర్తిగా పగతీర్చుకొంటుంది. కట్నాలు, కానుకలు పోసి, తన జీవితం సుఖమయ మార్గాల్లో నడిపించలేని తండ్రి చివరికి ముసలి మొగుణ్ణి కట్టబెట్టబోతున్నాడు. ఆ సంబంధంవద్దని తనకళ్లు ఉరిమి ఉరిమి వర్షించాయి. కుటుంబాన్ని ప్రతిఘటించింది. తండ్రి తనని కన్నెచెరనించి వదిలించాలి. పదికాలాలపాటు సుఖంగా డబ్బూ, దాబూ, దర్పంతో జీవించాలి. పదికాలాలపాటు కాదుగదా, పది గంటలసేపు ఆ ముసలిమొగుడితో కాపురం చెయ్యలేను.

ఇంటిచుట్టూ చిక్కని చీకటి వెంపరలాడుతోంది. ఇంకా దీపం వెలగలేదు. ఈ ఉత్తరం సంగతి తల్లికి చెపితే! అమ్మో! ఇంకేమన్నా ఉందీ? కింకిస్తుంది... ఎన్నాళ్ళనించి ఈ నాటకానికి నాంది? అని అడిగితే?......

ఆ ఉత్తరం ముక్కలు ముక్కలుకింద చింపేస్తే? పక్కింటివాళ్ళ ఇంట్లో అద్దెకుంటున్న ఆ అబ్బాయెంత బాధపడతాడు! అతని పేరు సోమశేఖరమట! పేరు చుట్టూ ఏదో పెద్దమనిషితనం తిరుగుతున్నట్టనిపించింది తనకి! 'నామాటకూ నాకూ విలువనిచ్చి లాలించే అన్నగారు తప్ప ఇంకెవరూ లేరు. నా వివాహం విషయంలో సర్వాధికారాలు నావే' అని మరీ మరీ వ్రాశాడు.

దీపం వెలిగింది. తల్లి ఏదో అధ్యాత్మ రామాయణంలో కీర్తన చదువుతోంది.

ఆ ఉత్తరం వ్రాసినాయన్ని ఒక్కసారి నిలదీసి నిజమడిగితే? ఎందుకలా రేపో మాపో పెళ్ళికాబోతోన్న పడుచుపిల్లకు ఉత్తరం రాయడం? అందాన్ని చూశా? చివరికి ఆశలు పెట్టి మోసగించడానికా? తన కుటుంబంలో తల్లీ తండ్రీ, అన్నలూ, తమ్ముళ్లూ అంతా నగుబాటు పాలుకావడానికా?

గుమ్మంముందుకి వంగి చూసింది. పొరుగింటి ఆడవాళ్ళు అరుగుమీద బాతాఖానీ దంచుతున్నారు. ఆ అబ్బాయి ఈపాటికి వచ్చే ఉండవచ్చు. రోజూ ఆ వేళకి తను చూచేసరికి నూతిదగ్గర స్నానం చేస్తుండేవాడు. తను బిందె తీసుకొని ముందుకు వెళ్ళడానికి సిగ్గుపడేది. అతను తనకంటె ఎక్కువగా బిడియపడుతూ తప్పుకొనేవాడు. తనని చూచినప్పుడల్లా గౌరవంగా తప్పుకొని తొలగిపోయేవాడు. ఇటువంటి సౌమ్యమూర్తి హృదయంలోంచి వెలువడిన ఈ లేఖ స్వార్థం గెలుచుకొని తనని ఉద్ధరించడానికి ముందంజ వేస్తున్న నిండు మానవుడు——

ఆలోచనలతో మెదడులో శిలాద్రవం కరుగుతోంది. తన హృదయంలో తెరమీద విరవిరలాడుతూ నర్తిస్తున్నది సౌందర్య కల్పన...

తనలో నిశ్శబ్దాన్ని చీల్చుకొని ప్రవహిస్తోన్న భావ, అతని పేరు తన లోలోపల లోతుల్లో ఎంతబాగా చొచ్చుకుపోతున్నది?

నిజంగా మీరేనా నాకు ఉత్తరం రాసింది? ఎందుకలా రాశారు? అలాంటి ఉత్తరం సృష్టించడానికి మీకెలాంటి స్వాతంత్ర్యం ఉంది? ఇది జీవితాలతో పోరాటం గాని, ఆటకాదు!

ఇదీ అతన్ని నిష్కర్షగా అడగవలసిన విషయం! అతని సమాధానం ఎలా వుంటుందో వినాలి!

అతను గదిలోకి వెళ్ళబోతున్నప్పుడు తను అడ్డంగా వెళ్ళి నిలబడింది. అతను స్తంభించిపోయాడు.

పరిచయంలేని చిరునవ్వుతో పలకరించింది.

"మీ ఉత్తరం చదివాను"

"ఊ" అని మూగగా సమాధానం.

రాజలక్ష్మివైపు ముఖమన్నా తిప్పకుండా సిగ్గుపడుతూ నించున్నాడు.

"మీ ఉత్తరం మా నాన్నగారికి చూపిస్తాను. నే నిప్పుడు పెళ్ళి చేసుకోబోతున్నది యేళ్ళుమీరిన వాడినని తెలుసుకొని నన్ను రక్షించడంకోసం మీరు ముందుకు వస్తున్నారని అర్థం అవుతోంది. ఇప్పుడు నాకేం చేయాలో అర్థం గాకుండావుంది. దానికి మీ సలహా ముఖ్యంగా కావాలి"

"మీ తల్లిదండ్రులతో సంప్రదించే కదే మనవివాహం — నామీద పూర్తివిశ్వాసం ఉంటే నే ముందుకురండి! ఆత్మ వంచన మాత్రం చేసుకోవద్దు. చీకటి పడింది. వెళ్ళండి! ఎవరేనా చూస్తే లేనిపోనివి అంటారు."

అతను లోపలికి దూసుకుపోయాడు.

రాజలక్ష్మి వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది. కళ్ళనిండా మేఘం కమ్ముకొని ఉంది. ఇంట్లో అడుగు పెడుతోంటే తండ్రి రాఘవయ్య ఏదో గొణుక్కుంటున్నాడు. తల్లి ఏదో సమాధానం చెపుతోంది.

"ఎక్కడి కెళ్ళావు ఇంతసేపట్నుంచీ, ఏమిటే నువ్వు చేస్తున్నది?" తండ్రి ప్రశ్న వేశాడు.

"పక్కింటి వాళ్ళమ్మాయితో మాట్లాడుతున్నాను." అంటూ బొంకింది.

తండ్రి సమాధానంవినకుండా, "ఆ మూడో పెళ్ళివారి సంబంధం స్థిరపరచడానికి రేపే వస్తున్నారు. అంతకంటే మంచి సంబంధం మాకు నచ్చింది కనిపించడంలేదు. ఇరవై ఎకరాల పొలం, సాలుకి పది వేలువచ్చే ఆస్తి అంతా అమాంబాపతు అరవై డబ్భై వేల రూపాయల ఆస్తి. ఆయన కావాలనికోరాలి గాని, ఎంతమంది కన్యాదాతలు పిల్లల్ని తెచ్చి ఆయన కాళ్లమీద పారేస్తారో నీ కేమైనా తెలుసా? మనకాస్తిలేకపోయినా కుటుంబ గౌరవం, సంప్రదాయం, వంశప్రతిష్ఠ చూసి ఒప్పుకొంటున్నాడు. దమ్మిడీ కట్నంలేదు. మొదటి పెళ్ళాం, రెండో పెళ్ళాం నగలన్నీ మన అమ్మాయివే! ఇంతకంటే మంచి సంబంధం ఈ భూప్రపంచంలో ఎవరు తీసుకురాగలరు చెప్పు.

తల్లి అందుకుంది. "ఎన్ని ఆస్తులున్నా

వాని జీవితానికి కావలసింది లేకపోయాక ఎందుకు?"

"ఆయన మూడో పెళ్ళివాడు, మూడో పెళ్ళివాడని మీ గోలగాని, ఆయనకేం తక్కువ చెప్పు! చిన్నప్పట్నుంచీ కష్టాలెక్కువై కాస్త వయస్సుమీరినట్టు కనిపిస్తాడు. మొన్న నేగా నలభయ్యో పడిలో పడెత—"

"ఆయన నలభయ్యో పడిలో పడితే, అమ్మాయి నూతిలో పడుతుంది ఆ తర్వాత మీ యిష్టం! ఎవరు విచారించీ ఏం లాభం లేదు." అని తల్లి నిష్కర్షగా వక్కాణించింది.

తండ్రి చిరచిరలాడుతూ గొణుక్కోవడం మొదలుపెట్టాడు మీ యిష్టం వచ్చినట్లేడవండి! నేను చేయగలిగిందేదో చేస్తాను"

రాజలక్ష్మి ఉత్తరం తీసుకొచ్చి తండ్రి సన్నిధానంలో ఉంచింది

తెప తెపలాడుతూ కూతురివంక ఆదోలా చూస్తూ "ఏమిటి కాయితం అన్నాడు.

"మీరు చదువుకోండి! మీ కిష్టమైతే నే చేసుకుంటాను" అంది


పూర్తిగా ఉత్తరం చదువుకుని విసవిసలాడుతూ, ఎవరో అప్రాచ్యుడు ఉత్తరం రాసిస్తే, నువ్వు పుచ్చుకుని, వాణ్ణి పెళ్ళాడతానని కులుకుతున్నావా? వాడి వంశం, గోత్రం, ఆస్తిపాస్తి చూచుకోనక్కరలే! కట్నం పుచ్చుకోకుండా చేసుకుంటానన్న మాత్రాన కాళ్ళు కడిగెయ్యాలనే! ఎన్నాళ్ళనించి సాగిస్తున్నావీ వ్యవహారం! ఇందాక అక్కడికేనా వెళ్ళివస్త?" అని గర్జించాడు.

వెక్కి వెక్కి ఏడుస్తూ, "నే నేపాపం ఎరగను! అతనెవరో నాకు తెలీదు. ఇందాక అక్కడికెళ్ళే వచ్చాను. ఎంతో నమ్మకంగా చెప్పారు నన్ను మూడో పెళ్ళివాడి కిస్తున్నారని తెలిసి బాధపడి, ఈ ఉత్తరం రాశానన్నారు. మీ రేవెళ్ళి ఒక్కసారి మాట్లాడి రండి" అంది.

అతనికి కూతురికి ఏదో తెరవెనక భాగవతం ఉందేమోనని తండ్రికి శంక. అపమార్గములో పడి పాడయ్యిందేమోనని భయం.

"ఐతే జరిగిందింతేనన్న మాట!" తండ్రి, చివరికి అంతు తేల్చుకుంటూ, "ఎలాగైనా జాగ్రత్తగా వుండాలమ్మాయ్! ఇప్పట్లో స్థిరపడకపోతే, నీవు దారితప్పితే, ఏనాటికీ అవంకర దిద్దుకోలేం! పేరూ వూరూ లేకుండా చెట్టూపుట్టకూ కాకుండాపోతావు! ఇంతకంటె నీకేం చెప్పను? వెళ్ళి పడుకో. పో! నేనతనితో మాట్లాడతాను!"—

రాజలక్ష్మి కంఠం గాద్గదికంలో గూడుకట్టుకొన్న ఆవేదన హృదయాన్ని చీలుస్తోంది. చెక్కిళ్ళను కన్నీటిచారలు చురచురలాడిస్తున్నయ్!



# ★ కన్నె చెర ★

బయటికొచ్చి తొంగిచూసింది. కటిక చీకటినల్లబడిన కసాయికత్తిలా భయపెట్టింది.

రాజలక్ష్మి ప్రకృతిదేవతల్ని మనసులో తలుచుకుంటూ, "నన్నూ నాఅభిజాత్యాన్నీ కాపాడేబాధ్యత మీ మీదనే వుంది? నాలాంటి అమాయకురాల్ని జీవితంలో వంచితురాల్ని చేయకండి!" అని దీనంగా ప్రార్థించింది.

* * *

"మీరేం సందేహించకండి! నాకు కట్నం, కానుకలమీద ఆశలేదు. పిత్రార్జితంలో నా వాటాకు ఆరెకరాల పొలం, ఇంట్లో సగం వాటా-మొత్తం నా భాగానికి వొచ్చేఆస్తి ఇరవై వేలకు తక్కువుండదు. నేనీ సంవత్సరం బి. ఏ. పూర్తిచేసి, ఏదైనా ఉద్యోగం సంపాదించుకోలేకపోలేను. ఇదీ సంగతి...తర్వాత మీ రాలోచించుకు నేనిశ్చయానికి రండి."

రాఘవయ్య ప్రశాంతంగా విన్నాడు. అతనిలో ఎలాంటి లోపం లేకపోగా మీదు మిక్కిలి స్వార్థరహితుడు, గుణవంతుడూ, ఉదారస్వభావుడుగా కనిపించాడు. రాఘవయ్య అనవసరంగా ఎందుకు శంకించానా అని విచారించి, ఆనందంతో ఉక్కిరిబిక్కిరయాడు.

"ఐతే మీ గోత్ర మేమిటి బాబూ?" ఆ ఒక్క సందేహం తీరిపోతే రాఘవయ్యకి జీవితం ధన్యమైపోయినట్లే!

"ఆంగీరస గోత్రీకులమండి."

దెబ్బతో ముసలాయన పిడుగుపడినట్లు కూలిపోయాడు.

"అంతా నాశనం....ఐపోయింది బాబూ! మా గోత్రం అదే...సమగోత్రీకులు సంబంధము కుదుర్చుకోవడం సంప్రదాయ విరుద్ధం...మహాపాపం."

సోమశేఖరం చిరునవ్వు నవ్వుతూ, "ఆ గోత్రాలొకటైనంతమాత్రాన కొంప మునిగేదేవుంది చెప్పండి! నాకలాంటి వాటిమీద నమ్మకంలేదు. కులాంతర వివాహాలే యీ కాలానికి పరిపాటయినప్పుడు గోత్రాలెందుకు పనికొస్తాయ్! మీరలాంటి చాదస్తం పడకండి! నేనెందుకొప్పుకున్నానో అదంతా మీమంచికోసం...మీ అమ్మాయికోసం..."

ముసలాయన క్రుంగిపోయాడు. ఏదో కూతుర్ని కేకవేసినా అనువైనసంబంధం దొరికిందని మురిసిపోయాడు. ఈ గోత్రాలగోడ అడ్డురావడంతో నే,ఆశలన్నీ కూలిపోయాయి.

"సంప్రదాయం నాశనంచేసి ఏకగోత్రాల్ని కలిపి పాడుచెయ్యలేను. అలాచేసి నలుగుర్లో నగుబాటు పాలవ్వలేను."

సోమశేఖరం నిట్టూర్పువిడుస్తూ, "మీరూ మీ సంప్రదాయం మీ దగ్గరే దాచుకోండి! అమ్మాయిని మూడో పెళ్ళివాడికిచ్చి తాడు తెంచకండి! అంతా చెయిజారిపోయ్యాక కులగోత్రాలు అడ్డొచ్చి ఓదార్చలేవు."—

ఇక నీతో నాకు పనిలేదన్నట్టు రాఘవయ్య లేచి నుంచున్నాడు: "వెళ్ళొస్తా. ఎవరికర్మ ఎవరు తప్పించగలరు?" అంటూ గదిలోంచి దాటుకుపొయ్యాడు. సోమశేఖరం బయటికొచ్చి తొంగిచూశాడు. చాదస్తంతో మథనపడుతూ కూతుర్ని ఆఖరికి మూడో పెళ్ళివాడికిచ్చి గొంతుకోద్దామనుకుంటున్నాడుగాని, సంఘపు కట్టుబాట్లు దాటి సాహసించలేకపోతున్నాడనుకున్నాడు.

* * *

తర్వాత రాజలక్ష్మి సోమశేఖరాన్ని కలుసుకొని, అగమ్యగోచరంగావున్న తన జీవితానికి శాంతిపథాన్ని వెదికి పెట్టమంది. దుఃఖాన్ని దోసిళ్ళతో పారబోస్తూ, "నాలో ఆశలు రేపారు. కాబోతున్నది కానివ్వక ఉత్తరంరాసి, నా హృదయాన్ని చిందరవందర చేశారు? నన్నెలాగైనా గట్టుకీడ్వండి, లేకపోతే బలవంతంగా చావడంతప్ప వేరే దారిలేదు"

"నాకోసం బలవంతపుచావు నువ్వెందుకు చావాలి? మీ నాన్నగౌరవం ధ్వంసంచేసి నువ్వేం బావుకొంటావు? నీకంటె నీతండ్రికి గోత్రం ముఖ్యం—నువ్వు సాహసించగలిగితే నాతో వచ్చెయ్. నీకే ఆపద రాకండా పువ్వుల్లో పెట్టి పూజిస్తాను."

రాజలక్ష్మి త్రుళ్ళిపడింది: "అమ్మో లేచి రావడమే! ఇంకేమన్నా వుందీ? మావాళ్ళకు తెలిస్తే రాచి రంపాన పెడతారు. ఊరూ వాడా కోడైకూస్తుంది. అలా లేచిపోయిన వాళ్ళనిగురించి ఎంతమంది ఎన్నివిధాల ఆడిపోసుకోవడం చూడలేదు. ఆ పనిమాత్రం నావల్ల గాదు."

"ఇంత పిరికిదానివైతే, నువ్వు సంప్రదాయానికి కట్టుబడి వుండిపో! నేనేం చేయగలిగిందిలేదు. మీ నాన్నకి నేను చెప్పగలిగిందంతా చెప్పాను. తర్వాత మీ యిష్టం"

రాజలక్ష్మి ఇదమిత్థమని తేల్చుకోలేక "నా కర్మ ఎలావుంటే అలా అవుతుంది. ఎవరికర్మకి ఎవరుబాధ్యులు? ముసలిమొగుడే నాకు గతి...అప్పుడే ఈ ప్రపంచం నామీద పగతీర్చుకొని వికటాట్టహాసం చేస్తుంది. అప్పుడు మీరుకూడా నా విధికి పకపక నవ్వుదురుగాని"—అంది.

సోమశేఖరానికప్పుడూ రాజలక్ష్మిని చూచి నవ్వురాలేదు. కాని ఆపుకోలేకండా నవ్వేశాడు. "నీకు వదుచు మొగుడూ, మీ నాన్నకి తగుడు ఏలాంటివాడైనా సంప్రదాయంగావాలి! ఉత్తర దక్షిణాల్ని ఒకచోటికెలా ముడేస్తావు?"

సోమశేఖరానికి దిక్కు తోచలేదు. అతనితో ఆమె వచ్చెయ్యడం, తర్వాత సమాధాన పరచుకోడంకన్న సుగమ మార్గం ఏవుంది? ధనసహాయం చేస్తాను, మరో సంబంధం చూడమని చెప్తే? తన అన్నగారొప్పుకొంటాడా డబ్బిచ్చి కన్యాదానం చేయించడానికి! తనకు మాలిన ధర్మం ఎక్కడైనా వుంటుందా?

ఏం తోచిందో రాజలక్ష్మి చివాల్న లేచి వెళ్ళిపోయింది. సోమశేఖరం ఎంత పిలిచినా ఆగలేదు. వెనక్కి తిరిగి చూశాడు. గదంతా గలభాగా వుంది. పుస్తకాలు చిందరవందరగా పడి వున్నయ్. ప్రశాంతి లేని మానవ హృదయంలా, గది శోభిస్తోంది. ఎంత మథన పడినా, అంతు చిక్కని రాజలక్ష్మి సమస్య తన మీదనే విరుచుకు పడేలా వుంది!

* * *

కూతురు నోరునొక్కి రాఘవయ్య మూడో పెళ్ళి సంబంధం స్థిరపరిచాడు. పెళ్ళికి పెద్ద హడావుడేం లేకపోయినా ముహూర్తమప్పుడు పీటల మీద కూర్చోవడమే! రాజలక్ష్మి మాత్రం భవిష్యదంధకారంలో వెలుగు కిరణాలు గవేషిస్తున్నది.

తీరా మహూర్తం నాటికి ఏమవుతుందో తనకే అర్థం కాకండా వుంది. ప్రాప్తకాలజ్ఞత్వాన్ని ప్రదర్శించి తప్పించుకుపోవాలని నిశ్చయించుకొంది. సోమశేఖరం ముభావంగా ఉండిపోయాడు. ఈ సమస్యతో తనకి నిమిత్తం లేదన్నట్టు!

* * *

రాజలక్ష్మి కారెలా ఎక్కి కూచుందో, కూచుంది. "ఏ ఊరెళతారు?" అని కండక్టరు అడిగినప్పుడు మాత్రం ఈ లోకంలోకి దిగి పడింది. మాటి మాటికి చేతిలో కాగితం వైపు చూసుకొని ఆవేగం ఆపుకొంటున్నది. వెనక తండ్రిగానీ పరుగెత్తుకొస్తున్నాడేమో అనే భయం రయంగా హృదయం చుట్టూ పరిభ్రమిస్తోంది. తీరా అక్కడికెళ్ళాక ఏమంటాడో, ఎలా భావిస్తాడో, అవమానిస్తాడో అంతా అగమ్య గోచరమైపోయి వుంది. తన కట్టూ బట్టా చూసి ఎవరేనా అనుమానించినా అనుమానించవచ్చు. కార్లో వున్న వాళ్ళందరి ముఖాలవైపు పరిశీలనగా చూసింది. ఎవరూ తన్ని గుర్తించేవాళ్ళు లేకపోవచ్చు. ఎవరో ఒక వ్యక్తి తనవైపు అదే పనిగా చూడటం గమనించి తలవంచుకుంది.

కారెప్పుడాగిందో, ఇలా ఎంతదూరం సాగిపోయి వచ్చిందో, ఎందుకిలా తను పరారై వచ్చిందో అంతా విధి విలాసం! ఈ

పాటికి లగ్నం దాటిపోయే వుంటుంది. ముడతలుపడ్డ ముసలాయన మూర్ఛపోయుంటాడు. తన తండ్రి ఎలా కంగారు పడుతున్నాడో తలుచుకొనేసరికి చిరునవ్వు పెదవులమీద విరిసింది.

"ఎక్కడికెళ్లాలమ్మగారూ!" అని రిక్షావాడు ఊహాలోకాల్లోంచి మేల్కొలిపేదాకా, తన్ను తాను మర్చిపోయింది. పరిష్కృతమైన తన సమస్య చుట్టూ భయం, వింత వేశంతో నర్తిస్తోంది.

"సూర్యనారాయణపురం వెళ్లాలి."

రాజలక్ష్మి ఆశలుపండే ఇల్లు అక్కడే వుంది! అక్కడికే తన పయనం!

తను గుమ్మం ఎక్కుతోంటే సోమశేఖరం కనిపించి, స్వాగతం చెబుతాడని ఆశించింది కాని అతడు కనబడలేదు వదినగారు మాత్రం నిండు హృదయంతో ఎదురొక్కింది. రాజలక్ష్మి స్థితిని, "అయ్యో! ఇంతకష్టం వచ్చిపడినా నిన్నొదిలి యెలా వచ్చాడు మరదిగారు" అని సంభ్రమించింది.

"ఎప్పుడొస్తారూ? లేకపోతే నేను వెళ్ళి మరోమార్గం చూసుకొంటా."

రాజలక్ష్మి మొహమాటపడుతూ అంది. సోమశేఖరం వదినగారు విశాలాక్షి ఆ మాటల కభిమానపడుతూ, "నీ సంగతంతా నాకు తెలుసునమ్మాయ్! నీవేం బాధపడకు! నీ తల్లి తండ్రుల్ని ఒప్పించి మా మరదిగారికిచ్చి పెళ్లి చేస్తాం. అంతవరకూ ఓపిక పట్టు——" అంది.

సాయంకాలానికి సోమశేఖరం, అతని అన్న నారాయణరావు ఇద్దరూ సైకిళ్లమీద వచ్చేరు.

విశాలాక్షి సోమశేఖరానికి ఎదురెళ్ళి, "నీకో మంచి విచిత్రం చూపించనా? నా గదిలోకి రా" అని తీసుకెళ్ళి తాను పక్కకు తప్పుకొంది.

రాజలక్ష్మి!

కళ్లెదురుగా చూస్తున్నా నమ్మలేకపోతూడు. ఆఖరికి 'సాహసే లక్ష్మి' అని తొక్కులు కట్టుక వాలింది. సంఘర్షణ తట్టుకోలేక పారిపోయి వచ్చింది. సోమశేఖరాన్ని చూచి తలవంచుకొంది. కాలి బొటనవ్రేలు నేలరాస్తూ, "తెగించి వచ్చేశాను! మీ అడ్రసు వాళ్ళింట్లో అబ్బాయి రాసిచ్చాడు. రెండురోజులుండి తిన్నగా వెళ్లిపోతాను అంతవరకూ నాకు ఆశ్రయ మివ్వండి!" అంది

అతని కళ్లనుంచి ఆనందబాష్పాలు ధారావాహినిగా శూన్యంలోకి ప్రవహించసాగినయ్! ఒక్క క్షణం విద్యుదాఘాతం తిన్నవాడిలా నిశ్చేష్టుడైపోయాడు. అన్నగారు వదినగారు వచ్చి ఇద్దర్నీ లోపలికి తీసుకెళ్ళి, "మీ మనసులు రెండూ ఏకమైతే వెంటనే వివాహం రహస్యంగా జరిగేట్టు చేదాం. వాళ్ళకీ విషయం తెలియనిస్తే ఏమాత్రం పనిజరక్కపోగా లేనిపోని అభాండాలు మనమీద వేస్తారు" అన్నారు. సోమశేఖరం, "రాజలక్ష్మిని ఆలోచించుకోనివ్వండి! తల్లి దండ్రులకి కూతురిమీద పగా, యేం?" అన్నాడు.

అక్కడ పెళ్లికూతురు లేకపోవటంతో రాఘవయ్య వ్యవహారం రసాభాసయింది. పెళ్లి వారు విరుచుకుపడ్డారు. నీతి నియమం లేని కుటుంబమన్నారు. నానా విధాలుగా ఆడిపోసుకున్నారు. ఒక్క క్షణంలో ఆ పేటంతా అట్టుడికినట్టుడికిపోయింది - రాజలక్ష్మి లేచిపోయిందని!

ఇక్కడ తాత్కాలికంగా పెళ్ళి పూర్తిచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నయ్! రాజలక్ష్మి నోరెత్తలేకపోయింది విశాలాక్షి చెప్పినట్టు చేయడమే తన జీవితానికి పరమావధిగా తోచింది. ఎక్కడ తండ్రి వచ్చి లాక్కుపోతాడో అని భయం వెంటాడుతున్నా, వాళ్లు నూరిపోసిన ధైర్యంతో నిలబడగలుగుతోంది! కాని తమ ఊరికీ ఇక్కడికీ ఎంతో దూరం లేకపోవడంవల్ల తన తండ్రి పసిగట్టి ఏ క్షణములోనైనా వచ్చి తన్ను లాక్కుపోవచ్చు! ఆ దురదృష్ట క్షణంనుంచి తప్పించుకొనేందుకు తను దాక్కోవాలి ఎవరికీ కనిపించకుండా ఇక యీ ప్రపంచం వించే దాక్కోవాలేమో?

విశాలాక్షి ముందు తన బరువునంతా వెలారుస్తూ, "ఏ క్షణంలో నా కెలాంటి బుద్ధి పుడుతుందో నేను చెప్పలేను. ఒకవేళ మా నాన్నగానీ వచ్చి తీసుకుపోతానంటే మీ రడ్డగిస్తారా? పీడ వదిలిందని సంతోషిస్తారు నన్ను అప్పజెప్పేయండి! నేను వెళ్ళిపోతాను. నాకిక బ్రతుకుమీద ఆశ లేదు. అటు వాళ్ల మాటా కాదనలేక, ఇటు మీవైపుకి రాక లోకంలో తలకిందులుగా వేలాడుతున్నాను. నన్నుద్ధరించడానికి మీరు ప్రయత్నించకండి! నా దారిన నన్ను పోనిస్తే అదే పదివేలు——నిమిషానికో మాట, గడియకో ఆలోచన, క్షణానికో భావంతో బాధపడుతున్న నాకు విషమే మంచి మందు' అంది.

ఎవరో తలుపు కొడుతూ కొత్తగొంతుతో కేకవేశారు. విశాలాక్షి రాజలక్ష్మిని లోపలికి నెట్టి, తలుపు తీసి, వచ్చిన వ్యక్తిని విచారిస్తూ, "ఎవరికోసం?" అంది. ఆయన కూడా గౌరవంగా జవాబిస్తూ, "సోమశేఖరం గారికోసం" అన్నాడు. "లోపల భోజనం చేస్తున్నారు కూచోండి!" అంది కుర్చీ చూపించింది. విశాలాక్షి హృదయంలో రాజలక్ష్మి తండ్రి రాఘవయ్య కాదుగదా! అన్న శంక మెరిసింది.

ఇంతట్లో సోమశేఖరం బయటికొస్తూ ఆగంతుక వ్యక్తిని ఆశ్చర్యంగా పలకరిస్తూ "మీరా! ఇలా వచ్చేరేం! ఏమిటి విశేషం" అన్నాడు కాస్త తడబాటుతో.

విశాలాక్షి కొక్క క్షణంలో అర్థమైపోయింది ఆయనెవరైందని. ఏం జరుగుతుందోనని గుండె గుబగుబ కొట్టుకోసాగింది. మెల్లిగా వెళ్ళి రాజలక్ష్మి వున్న తలుపు గొళ్లెం పెట్టింది.

రాఘవయ్య ఉచ్చస్వరంలో ఉద్రేకంతో మాట్లాడుతూ, "మాశావా నాయనా! రాజలక్ష్మి ఎంత చిచ్చు పెట్టిందో! కులానికీ సంప్రదాయానికి విరుద్ధంగా ప్రవర్తించింది. ఇంత ఘోరం ఏ ఆడదానికైనా చేతనౌతుందని అనుకోగలమా! ఎవడితోనో లేచిపో

(43-వ పేజీ చూడండి)

ఆమెలో
ఆనందం
సౌకుమార్యం
శక్త్యుత్సాహాలు
ఉట్టిపడుతున్నవి
దీనికి కారణం
ఆమె సేవిస్తున్న



SBY 31-TEL

బైల్ బీన్స్
(విరేచన కారిణి కూడా)

అసలైన బైల్ బీన్స్ను వైద్యులు ఆమోదించియున్నారు, అవి జగద్విఖ్యాతమైనవి మీకు విశేషంగా అలసట, నిరుత్సాహభావాలకు కారణమైన మలబద్ధాన్ని అవి పారద్రోలుతాయి. అవి మీ రక్తప్రవాహాన్ని శుభ్రపరిచి, యకృత్తును చురుకుపరుస్తాయి: ఇంద్రియాలన్నిటికి నూతనోత్తేజం కలిగిస్తాయి. చర్మాన్ని శుభ్రపరుస్తాయి. నియమంగా బైల్ బీన్స్ను సేవించడంవలన మీకు యౌవనం. శక్త్యుత్సాహాలు, ఉజ్జ్వలారోగ్యం, ఆకర్షణీయమైన రూపం చేకూరుతుంది.




ఇప్పుడే. నియమంగా బైల్ బీన్స్ను సేవించడం ప్రారంభించి జీవితమాధుర్యాన్ని సంపూర్ణంగా అనుభవించండి.

మీరు పొందినవి అసలైన
బైల్ బీన్స్
ఔనో కాదో జాగ్రత్తగా పరిశీలించాలి
మందులమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు స్టేట్ ఏజంట్లు: దాదా & కంపెనీ, పార్కుటౌన్ మద్రాసు-3.

# ★ భారతమహిళల పురోగమనం ★

1950 నాటికి మనదేశములో పనిచేస్తున్న స్త్రీలసంఖ్య ఈ విధముగా ఉన్నది. ప్రాథమిక బేసిక్ పాఠశాలలలో ఉపాధ్యాయినులుగా పనిచేసే స్త్రీలసంఖ్య 5,12,000 ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులుగా పనిచేస్తున్న స్త్రీలు 31,000 వుంది 1952లో రిజిష్టరయిన వైద్యురాండ్ర సంఖ్య 2602 లైసెన్సుపొందిన వైద్యురాండ్రు 2394 సీనియరు నర్సులు 15722 జూనియరు నర్సులు 1961. హెల్తు విజిటర్లు 635

ఉన్నతవిద్య కోరిన ఉపాధ్యాయినులు ప్రయివేటుగా విద్యార్జన చేయటానికి తగిన అవకాశాలు కల్పింపబడ్డాయి. విద్యాశిక్షణాలయాలకూ, శిక్షణావకాశాలకూ స్త్రీలకు అర్హత ఉన్నది. అన్ని రాష్ట్రాలలోను పాఠశాలల పర్యవేక్షణకు స్త్రీలు (Inspectress of Schools) నియమింప బడుతున్నారు.

పైన వివరింపబడిన ప్రగతి స్త్రీ విద్యకూ, వృత్తులకూ సంబంధించినది దీనిలో కూడా హెచ్చుతగులు ఉండే అవకాశము ఉన్నది కార్మిక పారిశ్రామిక రంగాలలో కూడా ఆ కాలపు పరిస్థితుల ననుసరించి కృషి జరిగింది. అదికూడా తెలిసికొనతగినదే ★

# ★ కన్నెచెర ★

(27-వ పేజీ తరువాయి)

యిందని, క్షణంలో మార్మోగిపోయింది ఇంత పాపిష్టిది బ్రతికేకంటె చస్తే నయం. నీ యింట్లోకి గానీ వస్తే వీధిలోకి గెంటేసి తలుపేసుకో బాబూ! ఆ ఛండాలపు ముఖం నేను చూడలేను" అన్నాడు

సోమశేఖరం ఏం ఎరగనట్టు ముఖం పెట్టి, "అంతపని చేస్తుందనుకోలేదు సుమండి! ఏం ఎరగనట్టుంటేది—ఇక మీరు వెళ్లండి ఒకవేళ వస్తే మీదగ్గిరికి పంపిస్తాను" అన్నాడు.

రాఘవయ్య ముఖం తుడుచుకొంటూ, "దాని పేరెత్తకు! ఆ ఛండాలిని మళీ మా యింట్లో అడుగుపెటనీయనేమే! మా యిల్లు మైలపడి పోదూ!"—

ఒక్క పెట్టున తలుపు దబదబ బాదుతూ రాజలక్ష్మి "నాన్నా నే నిక్కడే వున్నాను. నన్ను తీసుకపో, నీతో వచ్చేస్తాను" అంటూ భోరున యేడ్చింది.

ముగ్గురూ స్తంభీభూతులైపోయారు.

"ఇంట్లో పెట్టుకునే ఇంత నాటక మాడుతున్నారా బాయనా!" అన్నాడు రాఘవయ్య.

సోమశేఖరం కేకవేస్తూ, "తలుపు తీసి ఆమె నివతలికి తీసుకురండి ఆమె పిచ్చిదీ కాదు మంచిదీ కాదు—"


ఎవరూ అడ్డుచెప్పలేదు తలుపు తీశారు. బయటికొచ్చి తండ్రి కాళ్లముందు వాలిపోయింది "నన్ను ముక్కలు కింద నరికినా పాపం లేదు నాన్నా! మిమ్మల్నందర్నీ వీధిలో పెట్టాను. నన్ను తీసుకెళ్లి మీ ఇష్టం వచ్చినట్టు చేయండి" అంటూ ఏడ్చింది.

విశాలాక్షి కన్నీరు కారుస్తూ "లే పిచ్చిపిల్లా! మీ నాన్నగారితో మేం చెప్పి ఒప్పించుతాం. సోమశేఖరాన్నే పెళ్లాడుదువు గాని" అంది.

కూతుర్ని చూసి రాఘవయ్య చలించిపోయాడు. నిండు వాత్సల్యంతో రాజలక్ష్మిని దగ్గరికి తీసుకొని, "నిన్ను రక్షించలేని సంప్రదాయం ఎందుకమ్మా! నీ యిష్టం వచ్చినట్టే చేస్తాను" అన్నాడు కన్నీళ్లు పెట్టుకుంటూ.

అంతే! సోమశేఖరం జన్మలో మళ్లీ ఆమె పిచ్చిదీ కాదూ మంచిదీ కాదు; అనలేదు. ★


జెనెక్స్ అలారం గడియారము
భారతదేశమునకై ప్రత్యేకముగ
తయారుచేయబడినది




రోలెక్స్ వాచ్ కంపెనీ (ఈస్టరన్) ప్రైవేట్ లిమిటెడ్
దక్షిణ భారతదేశమునకు ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
పి. ఆర్ అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మౌంట్ రోడ్, మద్రాసు



శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1



అధైర్య పడవద్దు
శాస్త్రీయమైన, నిజమైన SEX—ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.
డాక్టరు రత్నంసన్స్,(Estd 1904)
మలకపేట బిల్డింగ్సు-హైద్రాబాద్-2.
(దక్కన్)